ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -104 పేజీలు - 08 వెల - 03/- శనివారం 26 జూలై 2025

# జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్..!

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత**

**ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని 2022లో పిటిషన్ దాఖలు**

**ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ**

**జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా ఉందని వ్యాఖ్య**





Justice Surya Kant Justice N Kotiswar Singh

న్యూఢిల్లీ,**జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. మిగతాది 2లో...

# కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష..

**◆ట్వీట్ చేసిన రాజ్‌నాథ్ సింగ్**

**◆కర్నూలులోని ఎన్‌ఓఏఆర్‌లో ప్రతిష్ఠాత్మక పరీక్ష**

**◆డీఆర్డీవో, క్షిపణి అభివృద్ధి భాగస్వాములను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్**

**◆'ఎక్స్' వేదికగా ఫొటోను పంచుకున్న కేంద్ర మంత్రి**



కర్నూలు**జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** డ్రోన్ నుండి క్షిపణి ప్రయోగాన్ని విజయవంతంగా పరీక్షించినట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ పరీక్ష ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గల నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్‌ఓఏఆర్)లో జరిగింది. ఈ ప్రయోగానికి సంబంధించిన ఫొటోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. డీఆర్డీఓ, ఈ క్షిపణి అభివృద్ధి మరియు తయారీలో భాగస్వాములైన ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్స్‌లను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారుమిగతాది 2లో...

# మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

**మోదీ విదేశీ పర్యటనలు..**

**ఒక్క ఫ్రాన్స్ పర్యటనకే రూ.25 కోట్లు**

**ఇటీవలి ఐదు దేశాల పర్యటనకు రూ.67 కోట్లు**

**రాజ్యసభలో విదేశాంగ శాఖ వెల్లడి**



# అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

**రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు**



హైదరాబాద్,**జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది.మిగతాది 2లో...

# 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటా

**చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం..**

**పేదరికంపై చేస్తున్న పోరులో తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారన్న చంద్రబాబు**

**ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి**




విజయవాడ **జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనలో భాగంగా తాను కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. సచివాలయంలో జీరో పావర్టీ - పీ4పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని ఆయన అన్నారు. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పీ4లో కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే అని ఆయన అన్నారు. మిగతాది 2లో...

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

**ఉభయ సభల్లో విపక్షాల నిరసన**

**సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు**



2లో.

# మొదటి దశ మూడేళ్లలో పూర్తి

**విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులపై మంత్రి నారాయణ కీలక ప్రకటన**

**మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడి**

**విజయవాడ మెట్రోకు రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామన్న మంత్రి**

**ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్టా, టిపాస్ కన్సల్టెన్సీలతో అవగాహన ఒప్పందం**

విజయవాడ **జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** విశాఖపట్నం, విజయవాడ మెట్రో మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈ రెండు ముఖ్య నగరాల మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మిగతాది 2లో...



# బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

**కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది**

**ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు**

**బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,**జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారుమిగతాది 2లో...



# తెలంగాణ కేబినెట్ భేటీ వాయిదా

**28న జరపాలని సిఎం నిర్ణయం**



# ‘బంగారు కుటుంబాల’ను దత్తత తీసుకుంటా

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. లక్ష్యం నెరవేరడానికి మరో రెండు లక్షల మంది మార్గదర్శులు అవసరమని తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం చివరలో ఉందని అధికారులు వివరించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ సందేశం రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది. ఓబుళాపురం మైనింగ్ కేసులో వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలుచేశారు. ఉమ్మడి ఏపిలో 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి అమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని తెలిపింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్‌లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారంది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు- స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

సంక్లిష్టమైన సాంకేతికతను అర్థం చేసుకోవడంతో పాటు ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉందని ఈ పరీక్ష నిరూపించిందని ఆయన పేర్కొన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)-వీ3గా వ్యవహరిస్తున్నారు. అయితే, దీని సాంకేతిక వివరాలను వెల్లడించలేదు. గతంలో డీఆర్డీవో పత్రాలు, బహిరంగ సమాచారం ప్రకారం గతంలో పరీక్షించిన యూఎల్‌పీజీఎం-వీ2 వేదికపైనే దీనిని అభివృద్ధి చేశారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలోని డీఆర్డీవోకు చెందిన ఎన్ఓఏఆర్ పరీక్ష కేంద్రాన్ని దీని కోసం ఎంచుకున్నారు. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించేందుకు ఇదే వేదికను ఉపయోగించారు. ఈ ఆయుధం ఫిక్స్‌డ్‌వింగ్ మానవరహిత విమానాలను కూల్చివేయడానికి ఉపయోగిస్తారు.

# మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

### మోదీ విదేశీ పర్యటనలు..

**జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చయిందనే వివరాలను ఆయన వెల్లడించారు.2021 నుంచి 2024 మధ్య కాలంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు రూ.295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ.25 కోట్లు ఖర్చయిందని వివరించారు. 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ.22 కోట్లు ఖర్చయిందన్నారు. ఇటీవల మోదీ ఐదు దేశాలలో పర్యటించగా దీనికోసం రూ.67 కోట్లు ఖర్చయిందని తెలిపారు. ఈ ఏడాదిలో మోదీ మారిషస్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటించారు. అయితే, ఈ దేశాలకు సంబంధించిన ఖర్చులను మాత్రం మంత్రి వెల్లడించలేదు.

# మొదటి దశ మూడేళ్లలో పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది.మంత్రి సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కిలోమీటర్లు పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఫేజ్-2లో మరో 30 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. విజయవాడ మెట్రో రైలుకు మరో రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు.

# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

### 28న జరపాలని సీఎం నిర్ణయం

హైదరాబాద్,**జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది.మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

### ఉభయ సభల్లో విపక్షాల నిరసన

### సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు

న్యూఢిల్లీ,**జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

# జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్..!

జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# ఉచిత బస్సులో ఇన్ని కొర్రీలా

### ఎక్స్ వేదికగా షర్మిల విమర్శలు

విజయవాడ,**జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకని అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అన్నారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండని ఆమె సూచించారు.

# బిసి రిజర్వేషన్లు తప్పల తడక

(మొదటి పేజీ తరువాయి)

42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ధి చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు.బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ధి కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

-----------

# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

### నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్,**జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు- సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ,



జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ-మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది.

# పట్టుదలతో సాధన చేసి రాణించండి

**- కర్నూలు మేయర్ బి వై రామయ్య**




**కర్నూలు ప్రతినిధి జులై 25 (రిపబ్లిక్ న్యూస్)** విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలంటే పట్టుదలతో సాధన చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బీవై రామయ్య అన్నారు. జిల్లా స్థాయి ఫ్లోర్ బాల్ ఎంపిక పోటీలను శుక్రవారం అవుట్ డోర్ స్టేడియంలో ఆయన కార్పొరేటర్లు లక్ష్మీకాంత్ రెడ్డి,విక్రమ్ సింహరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నూతన క్రీడల ద్వారా అవకాశాలు మెండుగా ఉంటాయని తద్వారా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రుల తోపాటు క్రీడారంగంలో విద్యార్థులను ప్రోత్సహించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అనంతరం కార్పొరేటర్లు లక్ష్మీకాంత్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో ప్రతిరోజు సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి డాక్టర్ రుద్ర రెడ్డి, జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు చిన్న సుంకన్న,జిల్లా ఫ్లోర్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు,జిల్లా యోగ సంఘం ఉపాధ్యక్షుడు సాయికృష్ణ,వ్యాయామ ఉపాధ్యాయులు మాధవి, తిరుమణి, లక్ష్మి,శేషు, లక్ష్మన్న మల్లికార్జున, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకోవాలి

**- డాక్టర్. శంకర్ శర్మ**

**కర్నూలు, ప్రతినిధి జూలై 25 (రిపబ్లిక్ న్యూస్ )**
కర్నూలు నగరంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న బాష్యం పాఠశాలలో ఫ్రెషర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్య అతిథిగా కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడారు. ఫ్రెషర్స్ డే అంటే ఉల్లాసంగా ఉత్సాహంగా గడపడం అన్నారు. నిజంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండడం అంటే నిశబ్దంగా ఉండడం అని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో పెద్దవారు,ఉపాధ్యాయులు చెప్పే విషయాలు వినాలన్నారు. విద్యార్థి దశలో తాను బాగా చదువు కోవడంతో నేడు ఉన్నతస్థానంలో ఉన్నానని అప్పుడు పరిస్థితులు ఎంతో కష్టంగా ఉండేదని ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవన్నారు. తమ పిల్లలు మంచి స్థానంలో ఉండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని మంచి పాఠశాలలో చదివిస్తున్నారని డాక్టర్ తెలిపారు. ఎవరైతే విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకుంటారో వారే భవిష్యత్తులో ఉన్నతస్థానంలో ఉంటారన్నారు. చదువుతో పాటు మంచి ఆరోగ్యం కోసం కురగాయలు,పండ్లు తీసుకోవాలని డాక్టర్ శంకర్ శర్మ సూచించారు. ప్రతి రోజు వ్యాయామం, క్రీడలతో పాటు కొంత సమయం నిశబ్దంగా ఉంటే ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# లింగాల గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**పాములపాడు జులై 25 రిపబ్లిక్ న్యూస్:-**రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో - తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు నియోజవర్గం, పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో సాములు , సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి ,ఆంజనేయులు , మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి, తిమ్మారెడ్డి, హరినాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొని, ఉత్సాహంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.



ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు ఏమేమి చేసిందో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ సవ్యంగా అందుతున్నాయా, లేదా? అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు ఏఎస్ఐ- యేసయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎం.వి. రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇస్కాల ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి, జూటూరు నాయిని. మధు, పూసల కృష్ణ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ- మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఎ-రవీంద్ర, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, తదితర నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ అభివృద్ధి - ప్రతి గడపకూ భరోసా



**కర్నూలు, ప్రతినిధి జూలై 25 (రిపబ్లిక్ న్యూస్ )** కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం ఈ. తాండ్రపాడు గ్రామంలో "సుపరిపాలనలో %-% తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ, గ్రామస్తుల సమస్యలను నేరుగా స్వీకరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళల వంటింటి కష్టాలు తగ్గాయి. తల్లికి వందనం పథకం, పెరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల ముఖాల్లో ఆనందం నింపాయి. గత పాలనలో లేని పారదర్శకత, నేడు ప్రజల ఇంటి వరకూ అందుతోంది. అని అలాగే. మంచి పాలన అంటే ఇదే. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితంగా పనిచేస్తూ, గడపగడపకు వెళ్లి నమ్మకాన్ని మరింత బలంగా మారుస్తున్నాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు. గ్రామంలో ఉన్న నీటి సమస్య %డ% కాలువలు మరియు రోడ్డు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు ఎమ్మెల్యే స్వతహాగా పరిశీలించి గత ఐదు ఏళ్ల పాలన వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలకు చెబుతూ మన ప్రభుత్వంలో ఈ సమస్యలన్నీ కచ్చితంగా తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కర్నూలు మండలం టిడిపి పార్టీ నాయకులు, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.



# పైప్‌లైన్ మరమత్తు పనులు దిగ్విజయంగా పూర్తి



- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- యథావిధిగా అదే వేళల్లో తాగునీటి సరఫరా
- ఆలస్యమయ్యో ప్రాంతాలకు ట్యాంకర్లతో సరఫరా
- పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూం ఏర్పాటు
- ప్రజల సంయమనానికి, సహకారానికి ధన్యవాదాలు



**కర్నూలు ప్రతినిధి జూలై25 (రిపబ్లిక్ న్యూస్)**
నగరానికి తాగునీరు అందించే వ్యవస్థలో ప్రధాన పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీలకు మరమ్మత్తు పనులను శుక్రవారం మధ్యాహ్నం విజయవంతం పూర్తి చేసినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వపాథ్ తెలిపారు. మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి అశోక్ నగర్ పంప్‌హౌస్‌కు ముడినీరు అందించే 1200 ఎంఎం ప్రధాన పైప్‌లైన్, లీకేజీల కారణంగా గత మూడు రోజులుగా నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్‌లైన్ కోసం సుమారు 60 మందితో జాతీయ రహదారిపై దాదాపు 130 అడుగుల వెడల్పులో, 20 అడుగుల లోతులో లీకేజీల కోసం తవ్వడం జరిగిందని తెలిపారు. గత మంగళవారం నుండి ప్రారంభమైన పనులు, లీకేజీలను గుర్తించేందుకు నగరపాలక సిబ్బంది, హైదరాబాద్‌కు చెందిన అనుభవజ్ఞులైన నిపుణుల సహాయంతో రాత్రింబవళ్లు నిర్విరామంగా బాగా శ్రమించారని కొనియాడారు. రెండు రోజుల్లో పనులు పూర్తి అవుతాయని తొలుత భావించగా, అనుహ్యంగా 5 లీకేజీలు బయట పడటం కారణంగా, వాటిని మరమ్మత్తులు చేయడానికి అనేక ఆటంకాలు ఏర్పడటంతో కొంత ఆలస్యంగా శుక్రవారం మధ్యాహ్నానికి పనులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. శుక్రవారం సాయంత్రం నుండి యథావిధిగా తాగునీటిని సరఫరా చేస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. మునుపటి వేళల్లోనే ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్నామని, సరఫరా ఆలస్యమవుతున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు. దీని కోసం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేశామన్నారు. గత మూడు రోజులుగా సంయనం పాటించి, నగరపాలక సంస్థకు సహకరించిన ప్రతి పౌరుడుకి, ప్రజాప్రతినిధులకు, జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టిన జాతీయ రహదారుల అధికారులకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాత్రింబవళ్లు శ్రమించి పనులను విజయవంతంగా చేయడానికి కృషి చేసిన ఇంజనీరింగ్ విభాగ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ అభినందనలు తెలిపారు. సంతోష్ నగర్ వద్ద పూర్తైన మరమ్మత్తు పనులను శుక్రవారం మేయర్ బి.వై. రామయ్య పరిశీలించారు. నగరపాలక కంట్రోల్ రూంను అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు పరిశీలించారు.

# నేర నివారణే ప్రథమ లక్ష్యం.

**మహిళలు ,పిల్లల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాం. - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్**






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 25)**
మహిళలు,పిల్లల భద్రత పై కర్నూలు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .
ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు.
ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.
ఈ రోజు కర్నూలు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళలు, చిన్న పిల్లల పై జరిగే నేరాలను అరికట్టేందుకు మహిళా సంక్షేమం, భద్రత, మహిళా సాధికారత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శక్తి యాప్, శక్తి వాట్సప్ సేవలు, శక్తి టీం పై విద్యార్థినులకు అవగాహన కల్పిసున్నామన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.
ఇంటర్నెట్, మొబైల్ డేటా వచ్చాక మహిళలు, యువతి,పిల్లలు టార్గెట్ చేసుకొని నేరాలు పెరిగిపోతున్నాయన్నారు.
మహిళా భద్రత కు పటిష్టమైన చట్టాలు, శక్తి టీం, శక్తి యాప్ లాంటివి ఉన్నాయని వీటిపై అందరూ అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందని ప్రతి ఒక్కరు భాద్యతగా ఉండాలన్నారు.
24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. శక్తి వాట్సాప్ 7993485111 , డయల్ 100, డయల్ 112 , కర్నూలు శక్తి వాట్సాప్ 7777877700, చైల్డ్ మ్యారెజెస్ 1098, సైబర్ క్రైమ్ 1930 ల పై అవగాహన చేస్తున్నామన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం తమ ఫోన్ లలో సేవ్ చేసుకోవాలన్నారు.
ఎవరైనా ఈవ్ టీజింగ్ పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడిన ఆకతాయిలకు కౌన్సిలింగ్ తో పాటు కేసులు నమోదు చేస్తున్నామన్నారు.
ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో ఒక రోజు లో ఒక కళాశాల, పాఠశాలలల్లో మహిళల భద్రత పై, సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశిస్తున్నామన్నారు.
కర్నూలు డిఎస్పీ
మాట్లాడుతూ. చదువుకున్న విద్యార్థినులు, మహిళలు ట్రాప్ అవుతున్నారన్నారు. అప్రత్తంగా ఉంటూ సమాజానికి అవగాహన కల్పించాలన్నారు.
మహిళా పియస్ డిఎస్పీ మాట్లాడుతూ. సోషల్ మీడియా పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకు, ఉజ్వల భవిష్యత్తుకు మాత్రమే సోషల్ మిడియా ను వినియోగించాలన్నారు.
అనంతరం విద్యార్థినులు అడిగిన సందేహాలను జిల్లా ఎస్పీ నివృత్తి చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల డీన్. డా. దేవకి దేవి, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, మహిళా పియస్ డిఎస్పీ శ్రీనివాసాచారి, సిఐలు అబ్దుల్ గౌస్, శ్రీధర్ , విజయలక్ష్మి ,ఎస్సైలు, శక్తి టీం, పోలీసు సిబ్బంది, కళాశాల మహిళా విద్యార్థినులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం

**పోస్టర్ విడుదల జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 25)**పిల్లల హక్కులకు ప్రాధాన్యత మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడే ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకుని, కర్నూలులో కోనేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఈ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు న్యాయ పరమైన హక్కులు చాలా ముఖ్యం. బాల కార్మికులు, బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, బాల భిక్షాటన వంటి సమస్యలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. ప్రజలు ఈ తరహా ఘటనలను గమనిస్తే, వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, లేదా 112, 100 వంటి టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. పిల్లలకు రక్షణ, సంరక్షణ కల్పించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. పిల్లల హక్కుల కోసం పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ బృంద సేవలను ప్రశంసించిన జిల్లా ఎస్ పి, తక్షణమే ఎఫ్ఐఆర్‌లు, జీడీలు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ భాగస్వామ్యంతో పోలీసు శాఖతో సమన్వయం బలపడినట్టు, పిల్లల రక్షణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతోందని వ్యాఖ్యానించారు. అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు జనజాగరణ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పిల్లల అక్రమ రవాణాలో పాల్గొనే వారికి కఠిన శిక్షలు విధించబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యుడు మధు సుధాకర్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జిల్లా కోఆర్డినేటర్ మౌనిక, ఏరియా కోఆర్డినేటర్ ముని స్వామి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సుంకన్న, మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వేప చెట్టుకు ఉరేసుకుని అనుమానాస్పద మృతి

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన తాలూకా పోలీసులు**

**కర్నూలు, ప్రతినిధి జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు తాలూకా పరిధిలోని వెంకాయపల్లె గ్రామ పొలిమేరల్లో వేప చెట్టుకు ఉరేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.
గ్రామ తలారి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, వెంకాయపల్లె శివారులోని %ఖజ% కెనాల్ గట్టు సమీపంలోని వేప చెట్టుకు ఓ మగ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు కనిపిస్తోంది. సంఘటనను గమనించిన వెంటనే తలారి, గ్రామ విఆర్ఓ ఖాజా గారికి సమాచారం అందించగా, విఆర్ఓ ద్వారా పోలీసులకు ఫిర్యాదు అందింది. ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి గుర్తింపు ఇంకా ఖరారవ్వలేదు. పూర్తి వివరాలు తెలుసుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోందని తాలూకా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.



# పరిశ్రమల స్థాపన వల్లనే ఆర్థిక ప్రగతి సాధ్యం

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ





**అనంతపురం కలెక్టరేట్ , జులై 25 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లాలో విస్తృతంగా పరిశ్రమల స్థాపన జరగాలని తద్వారా ఆర్థిక ప్రగతి సాధించవచ్చునని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 60 వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న పథకాల గురించి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. గత నెల లో జరిగిన సమావేశం నుంచి ప్రస్తుతం ఏక గవాక్ష విధానంలో 224ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోగా 25 దరఖాస్తులను ఆమోదించారు. మిగిలిన 16 దరఖాస్తులను కూడా సత్వరమే పరిశీలించి వాటిని కూడా ఆమోదించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. సింగల్ విండో పోర్టల్ లోపారిశ్రామికవేత్తలు దరఖాస్తులు చేసుకున్న అనుమతులను నిర్ణిత సమయంలో ఆమోదించాలని జిల్లాలో 20 20- 20 23 మరియు 20 23- 27 పాలసీలో 13 యూనిట్లకు గాను రూ. 230 లక్షల 54,540 సబ్సిడీ మంజూరుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. పీఎం ఈజీపి పథకం ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా నడుస్తున్న వారి విజయగాథలు క్రోడీకరించిన వాటిని జిల్లా పరిశ్రమ శాఖ అధికారి కలెక్టర్ కు అందజేయగా దీనిపై ఇన్చార్జి కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఉద్దేశించి మాట్లాడుతూజిల్లాలోఎంఎస్ఎంఈపార్కులో ఏర్పాటు చేయడానికిఅనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబుద్వారా యువతకు టెక్నాలజీ ట్రాన్స్ఫర్ , స్కిల్ ట్రైనింగ్ ఇచ్చే విధంగా ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, ఏడి రాజశేఖర్ రెడ్డి, వాణిజ్య శాఖ కృష్ణారెడ్డి, ఆర్టీవో వీర్రాజు, ఏపీఐఐసీ మేనేజర్ మల్లికార్జున, డిఎస్ డి ఓ ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి







**శ్రీ సత్య సాయి పుట్టపర్తి,జులై 25 ( రిపబ్లిక్ న్యూస్ ):** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో బాధ్యతాయుతంగా పనిచేసే సమర్థవంతమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మారాల పంచాయతీలో శుక్రవారం మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు పట్టి ఎమ్మెల్యే పల్లె సింధూర నుదుటిన తిలకం దిద్దారు. ఇంటింటి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానికంగా నెలకొన్న సమస్యలపై అర్జీల ద్వారా విన్నవించుకున్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలకు సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపారు ఎమ్మెల్యే . ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని సింధూర రెడ్డి పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువపై బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని రామస్వామి నాయక్ తాండా ,బాలే నాయక్ తండా రైతులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి విన్నవించుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఇంటింటి కార్యక్రమంలో భాగంగా మారాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. పాఠశాలలో బోధిస్తున్న విద్య విధానాలను,మధ్యాహ్న భోజనం పై విద్యార్థులతో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పుస్తకాలు , బ్యాగులు ,కూర్చునే బెంచీలు ,త్రాగునీరు మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు సన్న బియ్యం తో ఎంతో నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని విద్యార్థులకు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం తో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ప్రధాన ఉపాధ్యాయులకు మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు. అనంతరం నాలుగు,ఐదవ తరగతి విద్యార్థులకు సైన్స్ పాఠ్యాంశంలో ఉన్న కిరణజన్య సంయోగ క్రియ పాఠాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, మండల టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డి ,టీడీపీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు , గూనిపల్లి సహకార సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,గంగాధర్ యాదవ్ , మారాల చెరువు సంఘం అధ్యక్షులు నాగరాజు డీలర్ డీలర్ చంద్ర ,ఓబులేసు దుర్గమప్ప,తిప్పయ్య ఆంజనేయులు, కిష్టప్ప ,రామానాయుడు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణం కేసులో త్వరలో పెద్ద తలకాయలు బయటకొస్తాయి

**సిట్ అన్ని ఆధారాలతోనే ముందుకెళ్తోంది ఎమ్మెల్యే దగ్గుపాటి -అభివృద్ధి చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకుల విమర్శలు**

**రెడ్ బుక్ అమలు చేసి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**







**అనంతపురం అర్బన్, జులై 25 (రిపబ్లిక్ న్యూస్ ):** మద్యం కుంభకోణంలో త్వరలో పెద్ద తలకాయలు బయటికి వస్తాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 13వ డివిజన్ ఉమానగర్ లో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి రేణుకా యల్లమ్మ గుడి వద్ద నుంచి ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యేకు ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. సంక్షేమ పథకాలు అందుకున్న తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కొన్నిచోట్ల సాంకేతిక కారణాలతో పథకాలు అందలేదని ప్రజలు చెప్పారు. ఈ విషయాన్ని వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తొలి ఏడాదిలోనే దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దగ్గుపాటి అన్నారు. ఇది చూసి ఓర్వలేకనే వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తున్నారన్నారు. ప్రజల్లో ఎక్కడ మాకు మంచి పేరు వస్తుందన్న ఆందోళన వైసిపి నాయకుల్లో కనిపిస్తోందన్నారు. గతంలో ఎవరూ చూడని, వినని విధంగా మద్యం కుంభకోణానికి పాల్పడ్డారన్నారు ఇందులో కేందిస్థాయి నాయకుల దగ్గర నుంచి అధికారులు, మిథున్ రెడ్డి లాంటి వారు కూడా ఉన్నారన్నారు. సిట్ అన్ని ఆధారాలతో అరెస్టులు చేస్తోందన్నారు. మిథున్ రెడ్డి అరెస్ట్ కూడా ఇందులో భాగమేనన్నారు. త్వరలో ఈ కేసులో పెద్ద తలకాయలు కూడా అరెస్టు అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. మిథున్ రెడ్డి మొదటినుంచి ఒక దొర లాగా వ్యవహరిస్తుంటారని.. ఆయనకు జైల్లో కూడా దొర లాగానే ఉండాలని కోరుకుంటున్నారన్నారు. కానీ కోర్టు ఆదేశాల ప్రకారం జైల్లో సౌకర్యాలు కల్పిస్తారని స్పష్టం చేశారు. రెడ్ బుక్ అమలు చేసి ఉండి ఉంటే ఈరోజు పరిస్థితి వేరే లాగా ఉండేదన్నారు. మా పార్టీ వారికి మానవత్వం ఉందన్నారు. ఈ ఏడాది కాలంలోనే వైసీపీ నాయకులే చాలా మంది టిడిపి నాయకులను పొట్టన పెట్టుకున్నారన్నారు. జగన్ రెడ్డి ఒక మానవత్వం లేని నాయకుడని.. అందుకే తన వాహనం టైర్ కింద వ్యక్తి చనిపోతే కూడా శవాన్ని పక్కకు పడేసి పర్యటన సాగించారని ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, బండి కాశీ విశ్వనాథ్, నర్మదా, నాయుడమ్మ, రామకృష్ణ, సురేష్, నాగార్జున, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, కోనంకి గంగారామ్, సరిపూటి రమణ, పోతుల నరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, దలవాయి వెంకటనారాయణ, సంగా తేజస్విని, సాకే లక్ష్మీనరసింహ, నెట్టెం బాలకృష్ణ, రూపనగుడి రవి రాయల్, మణి రవి, వడ్డే భవాని తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో శుక్రవారం చేరారు. మదూరు పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ భీమరి యాదగిరి, డైరెక్టర్లు విఠల్ నాయక్, శ్రీశైలంతో పాటు పలువురు మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు.

# పదోన్నతులు కల్పించాం మెరుగైన సేవలు అందించండి

## జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపిఎస్



**అనంతపురం క్రైమ్, జులై 25 (రిపబ్లిక్ న్యూస్ ):** ఏఎస్సైలు నుండీ ఎస్సైలుగా పదోన్నతులు కల్పించాం. మెరుగైన విధులతో ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ సూచించారు. జిల్లాలలో పని చేస్తున్న 1990 బ్యాచ్ కు చెందిన 24 మంది ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి కల్పించారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులతో కలిసి పదోన్నతి పొందిన ఎస్సైలు శుక్రవారం ఎస్పీని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యుడు, ఎస్సైగా పదోన్నతి పొందిన సాకే త్రిలోక్ నాథ్ జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనతి కాలంలోనే వేగంగా పదోన్నతులు ఇవ్వడంలో జిల్లా ఎస్పీ తీసుకున్న చొరవ, కృషి పట్ల వీరంతా హర్షం వ్యక్తం చేశారు. పదోన్నతి పొందిన ఎస్సైలతో పాటు జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూలు నుండీ వెళ్లిపోయిన పిల్లల ఆచూకీ లభ్యం



**అనంతపురం క్రైమ్, జులై 25 (రిపబ్లిక్ న్యూస్ ):** కూడేరు, నార్పల, గార్లదిన్నె, గోరంట్ల మండలాలకు చెందిన నలుగురు విద్యార్థులు స్థానిక ఒకటో రోడ్డులోని పొట్టిశ్రీరాములు పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతూ మూడవ రోడ్డులోని బి.సి హాస్టల్ లో ఉంటున్నారు. బాగా చదువుకోవాలని లేదంటే చర్యలు తీసుకుంటామని స్కూలు టీచర్లు సూచించడంతో నలుగురు ఏకమై గురువారం సాయంత్రం చెప్పాపెట్టకుండా స్కూలు నుండీ వెళ్లిపోయారు. నలుగురు పిల్లల మిస్సింగ్ పై మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన సి.ఐ శాంతిలాల్ రంగంలోకి రెండు ప్రత్యేక బృందాలను పంపి బెంగుళూరు, తిరుపతి నగరాలలో పోలీసులుగాలింపు చేపట్టారు. టెక్నాలజీ సహాయంతో తిరుమలలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసుల సహకారంతో సదరు నలుగురు విద్యార్థులను మూడవ పట్టణ పోలీసులు సురక్షితంగా హ్యాండోవర్ చేసుకుని అనంతపురం తీసుకొస్తున్నారు.

# పారదర్శకత కోసమే సమాచార హక్కు చట్టం

## ఐసీడీఎస్ పీడీ నాగమణి



**అనంతపురం, జూలై 25 (రిపబ్లిక్ న్యూస్ ) :** అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం ఉద్దేశమని ఐసీడీఎస్ పీడీ నాగమణి అన్నారు. నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ లోని సమావేశ భవన్ లో ఫైట్ ఫర్ రైట్స్, సమాచార హక్కు చైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సదస్సులో సీడీపీఓలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన పీడీ నాగమణి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం సవ్యంగా పని చేయాలన్నా, అవినీతిని అరికట్టాలన్నా, ప్రభుత్వాలు, ప్రభుత్వ శాఖలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం తీసుకువచ్చిందని ఆమె వివరించారు. పౌరులకు విషయ పరిజ్ఞానం ఉండడం, సమాచారంలో పారదర్శకత చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సమాచార హక్కు అధికార యంత్రాంగం విధులను చక్కగా వివరించారు. శాఖాపరమైన అంశాల గురించి ఏదైనా సమాచారం కావాలని ఎవరైనా దరఖాస్తు చేస్తే ఎలా వ్యవహరించాలో ఆమె స్పష్టంగా తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల సీడీపీఓలతో పాటు పీడీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు బాబా నూరుద్దీన్, ధనలక్ష్మి హాజరయ్యారు.

**సీడీపీఓలతో ప్రత్యేక సమావేశం**

అనంతరం తన ఛాంబర్ లో సీడీపీఓలతో ఐసీడీఎస్ పీడీ నాగమణి సమావేశం నిర్వహించి అనేక అంశాలపై చర్చించారు. సమావేశంలో ఐసీడీఎస్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఖాజీ రఫీమున్నీసా పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ తనిఖీ

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్







**అనంతపురం రూరల్, జులై 25 (రిపబ్లిక్ న్యూస్ ):** బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని పర్చూరు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. శుక్రవారం పర్చూరు శాసన సభ్యులు సాంబశివరావుతో పాటు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఇందులో భాగంగా గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని మంత్రి, ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. అనంతరం సీసీ రోడ్స్ ను పరిశీలించారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి, ఎమ్మెల్యే వివరించారు. అనంతరం మార్కెట్ యాడ్ ని తనిఖీ చేసి, నాగులపాలెం వద్ద నాయకులు ప్రజలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు విజయవంతం చేశారు.

# పాములపాడు గ్రామానికి చెందిన బాధితురాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య



**పాములపాడు జూలై 25 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా పాములపాడు గ్రామానికి చెందిన మంద.లక్ష్మమ్మ కి 4,00,347- రూపాయలుముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు కోట్ల.నాగేశ్వర్ రెడ్డితో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, తదితర ప్రభుత్వ అధికారులు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ-మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ- రవీంద్ర, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

శనివారం 26 జూలై 2025

# జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో మెరిసిన విద్యార్థుల ను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 25 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణం %G.V.J% బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్‌లోని %K.V.K% ఇండోర్ స్టేడియం వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులు జిల్లాలో అద్భుత ప్రదర్శనతో మెడల్స్ సాధించి, పట్టణ గౌరవాన్ని పెంచారు.విజయవాడ పట్టణంలోని చెన్నుపాటి స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణా జిల్లా అండర్-19 బ్యాడ్మింటన్ పోటీల్లో:
ఎస్. నటరాజ్ (బాయ్స్ విభాగం) గోల్డ్ మెడల్
. కార్తిష (గర్ల్స్ విభాగం) గోల్డ్ మెడల్
కోవిద్ కేతేశ్వర్ అండర్-11 డబుల్స్ బ్రాంజ్ మెడల్,
చరణ్ అండర్-15 విభాగం బ్రాంజ్ మెడల్ ,
తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని సర్దార్ పటేల్ స్టేడియంలో: నదియా సిల్వర్ మెడల్
నల్గొండ జిల్లా కోదాడలోని %ERS% స్టేడియంలో:
సాత్విక్ సాయి అండర్-11 బాయ్స్ గోల్డ్ మెడల్ , . వర్షిత అండర్-11 గర్ల్స్ సిల్వర్ మెడల్ , ఇంకా, . రమ్య స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) నిర్వహించే %NIS% సర్టిఫికేట్ కోర్స్‌కు ఎంపికై విజయవంతంగా పూర్తిచేశారు.ఈ గౌరవ ప్రదమైన విజయాలను




పురస్కరించుకు ని, విద్యార్థులు వారి తల్లిదండ్రు లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే స్వయంగా వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూజగ్గయ్యపేట నుండి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి ఎదిగే స్పోర్ట్స్ టాలెంట్‌ను ప్రోత్సహించడమే నా ప్రధాన లక్ష్యం. విద్యార్థులు క్రమశిక్షణ తో సాధన చేస్తే అంతర్జాతీయ స్థాయిలో కూడా మెరిసే అవకాశ ముంది. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ కోచ్ గోపి ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నటులు, పద్మ శ్రీ కీ.శే. కోట శ్రీనివాసరావు సంస్మరణ సభలో పాల్గొన్న సామినేని ఉదయభాను.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ౧ జులై 25 (రిపబ్లిక్ న్యూస్)**




తెలుగు చిత్రసీమ విలక్షణ నటుడుని కోల్పోవడం దురదృష్టకరం: సామినేని ఉదయభాను. విజయవాడ, హోటల్ ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు ఎన్టీఆర్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రముఖ చలన చిత్ర నటులు, పద్మశ్రీ కీ.శే. కోట శ్రీనివాసరావు శ్రద్ధాంజలి సభలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం %ఓ% వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు %పా.ఎ.చీ%.మాధవ్ తో కలిసి పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. అనంతరం అతిధులతో కలిసి కోట శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ పద్మశ్రీ కీ.శే. కోట శ్రీనివాసరావు తెలుగు సినీ చరిత్రలో తనకంటూ, ఓ అధ్యాయాన్ని లిఖించుకున్న విలక్షణ నటుడని, కృష్ణా జిల్లా కంకిపాడు లో పుట్టి రంగస్థలంపై ఓనమాలు దిద్ది, వెండితెరపై కొత్తదనాన్ని నింపిన నటుడు ప్రతి పాత్రకూ వంద శాతం న్యాయం చేసే కోటా శ్రీనివాసరావు ఆ పాత్ర తీరు తెన్నుల బట్టి రకరకాల మాండలికాల్లో సంభాషణలు పలుకుతూ అన్నిప్రాంతాల వారితో మా వాడే అనిపించు కున్న మహానటుడని తెలిపారు. రాజకీయాల్లోనూ 1999-2004 మధ్య విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి %దీజీూ% తరపున ఎమ్మెల్యేగా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, విజయవాడ నగర బీజేపీ పార్టీ నాయకులు, జనసేన నాయకులు, కోట శ్రీనివాసరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర స్వర్ణాంధ్రకు వెలుగుబాట

**- సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**

**- ఆగస్టు 7 నుంచి ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ జులై 25 (రిపబ్లిక్ న్యూస్)**



స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి అక్షరాంధ్ర వెలుగుబాట అని సమష్టి కృషితో అక్షరాస్యత కార్యక్రమా న్ని విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఉల్లాస్ - అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమంపై కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి అక్షరాస్యత లక్ష్యాలను చేరుకునేందుకు సరైన ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. వయోజనులైన నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేయాల న్నారు. 2024-25లో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం కింద ఎంపిక చేసిన 16 గ్రామీణ మండలాల్లో నిరక్షరాస్యులయిన స్వయం సహాయక సంఘ మహిళలను గుర్తించి అక్ష రాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ ఏడాది అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమం ద్వారా ఈ నెల 31వ తేదీ నాటికి మండలాల్లో వాలంటీర్ టీచర్లను గుర్తించి, మ్యాచింగ్ - బ్యాచింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటీర్ టీచర్‌ను మ్యాపింగ్ చేయాల న్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి 28 వరకు ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, తర్వాత మండల స్థాయిలో వాలంటీర్ టీచర్లు, రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ కార్యక్రమాలు ఎంపీడీవో ఆధ్వర్యంలో జరుగుతాయన్నా రు. ఆగస్టు 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు నిర్వహించాల్సి ఉంటుందన్నా రు. ఈ తరగతుల్లో ఫంక్షనల్ లిటరసీతో పాటు ఆర్థిక అక్ష రాస్యత, డిజిటల్ అక్షరాస్యత లో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్చి నెలలో వారికి అసెస్‌మెంట్ పరీక్ష నిర్వహించడం జరుగు తుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి జి.ప్రసాదరావు, డీఈవో యూవీ సుబ్బారావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫ్రైడే డ్రై డే కచ్చితంగా పాటించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 25 (రిపబ్లిక్ న్యూస్)**
దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే నిర్వాహనతో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శు క్రవారం ఉదయం పూర్ణనంద పేట లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమా న్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివ సిస్తున్న ప్రజల వారి ఇళ్లలోఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించా రు. ప్రతి శు క్రవారం ఫ్రైడే డ్రై డే పాటించడం వల్ల ప్రజలు దోమ కాటు వల్ల అనారోగ్యం పాలవ కుండా ఉండవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు.
అంతేకాకుండా సైడ్ డ్రైన్లలో పాల్గొన్నారు, ఎమెల్ ఆయిల్స్ స్ప్రే చేయటం కలవర్ట్ ల వద్ద ఫాగింగ్ చేయడం వంటి యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించి దోమలను నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నారు.తదుపరి గులాబీ తోట లో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించి, ప్రతి రోజు నోడల్ ఆఫీసర్లు కచ్చితం గా తమ తమ అన్న క్యాంటీన్ల ను పరిశీలించి ఎటువంటి లోపం లేకుండా మరమ్మతులులేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చూసుకోవాలని అధికా రులని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జున రావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీస ర్ డాక్టర్ అన్నపూర్ణ, బయోలజీ స్ట్ కామేశ్వరరావు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్ మలేరియా వర్కర్లు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

**- 0866 2574454 నంబర్ తో ఏర్పాటు**

**- విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 25 (రిపబ్లిక్ న్యూస్)** బంగాళాఖాతంలో అల్ప పీడనం ప్రభావంతో విస్తారంగా కురుస్తు న్న వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలకు అనుగు ణంగా క్షేత్రస్థాయిలో అప్రమత్తం గా ఉన్నామని, నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 0866 2574454 నంబరుతో 24 గంటలూ పని చేసే విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయ డం జరిగిందన్నారు. డివిజన్ లో వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఈ ఫోన్ నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని ఆర్డీవో చైతన్య కోరారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారంటీ నందిగామ మండల విస్తృతస్థాయి సమావేశం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ జులై 25 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తల తో సమావేశమైనా నందిగామ మాజీశాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు అమలు సాధ్యం కానీ హామీలివటం అధికారం లోకి వచ్చిన తరువాత విస్మరిం చటం ముఖ్యమంత్రి చంద్రబాబు కు వెన్నెతో పెట్టిన విద్యని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరిం చాలన్నారు. ముఖ్యంగా మండలంలోని




అన్ని గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం మోసాలను అర్థ మయ్యేలా వివరించాలని తెలిపారు. కూటమిని నమ్మి మోసపోయిన ప్రజలు: ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల పూర్తిగా మోస పోయారని జగన్మోహన్ రావు తెలిపారు ఏడాది కాలంగా ప్రజలకు చేసిందేమీ లేక పోయినా సుపరిపాలన - తొలి అడుగు అంటూ ప్రజలను మరోసారి ఏ మార్చే యత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల ను అదిగో చేస్తున్న ఇదిగో ఇస్తున్నామంటూ అసత్య ప్రచారాలు చేయటం తప్ప ఒక పథకాన్ని కూడా సమర్థవంతం గా అందించిన దాఖలాలు లేవని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తే కూటమి ప్రభుత్వ%శీ% మాత్రం ఇచ్చే అరకొర పథకాలను షరుతులు విధించి అనర్హులంటూ లబ్దిదారులను కుదిస్తుందని తెలిపారు. వారి మోసాలను ప్రజలు గమనిస్తు న్నారని రానున్న కాలంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆవిష్కరణల్లో జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషి

**- రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌తో స్టార్టప్‌లకు సరికొత్త ఊపు**

**- వివిధ సమస్యలకు అందరికీ అందుబాటులో ఉండే పరిష్కారాలు**

**- జిల్లాకు ఆర్‌టీఐహెచ్ స్పోక్‌ను కేటాయించినం దుకు సీఎంకి కృతజ్ఞతలు**

**- విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకూ చొరవ**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 25 (రిపబ్లిక్ న్యూస్)**
రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్), స్పోక్స్ ద్వారా స్టార్టప్‌లకు కొత్త ఊపు రానుంద ని ఈ స్పోక్‌ను సద్వినియోగం చేసుకుంటూ జిల్లాను ఆవిష్కర ణల్లో నెం.1గా నిలిపేందుకు కృషిచేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు.కలెక్టరేట్ ప్రాంగణంలో శు క్రవారం వివిధ స్టార్టప్ కంపెనీలు ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ లక్ష్మీశ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతలకు, కొత్త ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని వేదిక గా తీర్చిదిద్దేందుకు అమరావతి లో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు చేయడం జరుగు తోందని. దీనికి అనుసంధానంగా రాష్ట్రంలో అయిదు ప్రాంతాల్లో స్పోక్స్‌లను కేటాయించడం జరిగిందని. ఎన్‌టీఆర్ జిల్లాకు కూడా ఒక స్పోక్‌ను కేటాయించి నందుకు ముఖ్యమంత్రికి ధన్య వాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఎనికేపాడులో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ స్పోక్‌ను త్వరలోనే ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని. ఈ నేప థ్యంలో సన్నద్ధతలో భాగంగా ట్రయల్‌రన్‌గా కలెక్టరేట్ ప్రాంగణంలో దాదాపు 62 స్టార్టప్‌లు తమ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, లిక్విడ్-సాలిడ్ వేస్ట్ రీసైకిలింగ్, డ్రోన్స్ యూజ్ కేసులు, అగ్రి టెక్, ఎన్విరాన్ డిజిటల్ వంటి సొల్యూషన్స్‌ను ప్రదర్శించినట్లు వివరించారు. సమాజంలో నిత్య జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలకు అందరికీ అందుబాటులో ఉండే లా కళాశాల విద్యార్థులు, యువ త కొత్త ఆలోచనలతో ప్రాజెక్టుల కు రూపకల్పన చేస్తున్నారని, వీరికి అన్ని విధాలా ఆర్‌టీఐహెచ్ హబ్, స్పోక్స్‌ల ద్వారా మద్దతు లభిస్తుందన్నా రు. చాలా తక్కువ ఖర్చులో అందరికీ అందుబాటులో ఉండే టెక్ సొల్యూషన్స్‌ను ప్రోత్సహిం చి. వివిధ పథకాలను సద్విని యోగం చేసుకునేలా, బ్యాకింగ్ మద్దతుకు సహాయసహకారాలు అందజేయడం జరుగుతుంద న్నారు. ఇప్పటికే కలెక్టరేట్‌లో ఇగ్నైట్ సెల్ ద్వారా వివిధ శాఖల పరిధిలో అందుబాటులో ఉన్న పథకాలు, వాటిని సద్విని యోగం చేసుకునేందుకు మార్గా లపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, సరికొత్త ఆవిష్కర ణలు దిశగా నడిపించేందుకు రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ దోహదం చేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వివిధ స్టార్టప్ సంస్థల ప్రతినిధులు, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తది తరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేంకటేశ్వర స్వామి ఆలయ మహా సంప్రోక్షణ

**- ఈ నెల 26 నుంచి ఆరు రోజుల పాటు అష్టబంధన మహా సంప్రోక్షణ, కుంభాభిషేకం**

**- ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 25 (రిపబ్లిక్ న్యూస్)**
తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో విజయవాడ పున్నమ్మతోటలో వేంచేసియు న్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ నెల 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహెూ త్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్ట డం జరిగిందని, భక్తులు స్వామి వారి మహా క్రతువులో పాల్గొని తరించాలని ఆలయ పర్యవేక్ష కులు ఎం.మల్లికార్జున కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ నుంచి పున్నమ్మతోటలో గల వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మహా సంప్రోక్షణ కార్యక్రమాలను ఆలయ పర్య వేక్షణ అధికారి మల్లికార్జున రావు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం హిందూ దేవాలయాలను ప్రతి 12 ఏళ్లకోసారి మహా సంప్రోక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యం లో విజయవాడ పున్నమ్మతోట నందు టీటీడీ అధికారులు, స్థానిక భక్తులు, దాతల సహకా రంతో 2010లో ఆలయ నిర్మాణాన్ని చేపట్టి 2012లో స్వామివారి విగ్రహ ప్రతిష్టగావిం చడం జరిగిందన్నారు. విగ్రహ ప్రతిష్ట జరిగి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని అష్ట బంధన మహా సంప్రోక్షణ, కుంభాభిషేకా లను నిర్వహించాలని టీటీడీ ఆగమ సలహాదారు పరాశరం భావనారాయణాచార్యులు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆరు రోజుల పాటు అత్యంత వైభవంగా వేంకటేశ్వర స్వామి వారి ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామన్నారు. ఆరు రోజుల పాటు శోభాయమానం గా నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా నిత్య హెూమం, యజ్ఞ యాగాలు, అష్టబంధన ద్రవ్యా రాధనం, తిరుమంజనం, కళా వాహనం, ప్రథమ కాలార్చనం, అక్షతారోహణ, బ్రహ్మ ఘోష, ఆచార్య రుత్విక్ బహుమానం వంటివి నిర్వహించడం జరుగు తుందని, ఈ కార్యక్రమాలకు భక్తులు తరలివచ్చి విజయ వంతం చేయాలని ఆయన కోరారు. అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహెూత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ఆగమ శాస్త్ర పండితులు, వేద పండితులు స్వయంగా నిర్వహించేందుకు ఇప్పటికే నగరానికి చేరుకోవడం జరిగిందన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు.ఆర్.బాలమురళీ కృష్ణ అయ్యంగార్ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహెూత్సవాల్లో భాగంగా ఈ నెల 26న ఉదయం 8.30 గంట కు ఆచార్య వరణం, వాస్తు శాంతి, అకల్మష హెూమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతా యని, సాయంత్రం మృత్సంగ్రహ ణం, అంకురార్పణం జరుగు తుందన్నారు. 27వ తేదీన అగ్ని మథనం, పంచాగ్ని ప్రణయనం, అగ్ని ప్రతిష్ట, బింబాత్ కుంభే కళాపకర్షణ, ఉపచార సమర్పణం, ఉక్త హెూమాలు జరుగునని పేర్కొన్నారు. ఈ నెల 29న సర్వ శాంతి, సహస్రాహుతి హెూమాలు నిర్వహిస్తామని, 30వ తేదీన అష్టబంధన ద్రవ్యారాధనం, మహా శాంతి హెూమాలు, ఉష్ణబంధనం, విశేష మహాశాంతి తిరుమంజనం, ధాన్యాధివాసం, సర్వదైవత్య హెూమం, దోష ప్రాయశ్చిత్త హెూమాలు నిర్వ హిస్తారన్నారు. 31వ తేదీన ఉదయం మహా పూర్ణాహుతి అనంతరం చిత్త నక్షత్ర యుక్త తులాలగ్న శుభ ముహూర్తాన స్వామివారి ఆలయ ప్రవేశం చేస్తారని వివరించారు. 12 ఏళ్ల కోసారి జరిగే ఈ మహా క్రతువు లో భక్తులందరూ వేలాదిగా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయడం ద్వారా స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆలయ అర్చకులు వేదాంతం వెంకట శశికిరణ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ చేకూరి లలితా రమాదేవి, దాతలు మాకినేని విజయ్‌కుమార్,ఆర్.సంజీవరెడ్డి, ఎస్.వేణు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్**
నారాయణాఖేడ్ నియోజకవర్గంనగల్ గిద్ద మండల పరిధిలోని ఎస్గి గ్రామంలో ఈరోజు గ్రామ స్వరాజ్యం సంస్థ కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా దానిని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం వలన అనేక పేద మధ్యతరగతి మహిళాలకు ఇదో గొప్ప సువర్ణ అవకాశమని ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మహిళలకు సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు కూడా అందిస్తున్నామని ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకం ప్రారంభం నుంచి నేటి వరకు 200 కోట్ల మహిళలు ప్రయాణించడం జరిగిందని ఎమ్మెల్యే గారు అన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు విట్టల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్,అంజి రెడ్డి %pacs% వైస్ చైర్మన్,రహీమ్,గుండె రావు పాటిల్, అనిల్ పాటిల్ మాజీ సర్పంచ్, నారాయణజాదవ్,మహిళలు పాల్గొన్నారు.

## నేడు హిందూ ప్రముఖుల ఆత్మీయ సమ్మేళనం

### హిందూ ధర్మ పరిరక్ష కోసం -తాండూరు హిందూ వాహిని పిలుపు






**తాండూరు, జూలై 25 (రిపబ్లిక్ న్యూస్):**
హిందూ ధర్మ పరిరక్షణ కోసం హిందూ ఆత్మీయ బంధు సోదరులు అందరూ హిందూ ప్రముఖుల ఆత్మీయ సమ్మేళనం ను తరలిరావాలని తాండూరు వాహిని సభ్యులు పిలుపునిచ్చారు. శనివారం తాండూరు పట్టణంలోనీ తులసి గార్డెన్ లో హిందూ ప్రముఖుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. ఇందుకోసం శుక్రవారం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హిందూ వాహని సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హిందూ వాహిని సభ్యులు మాట్లాడుతూహిందూ వాహాని వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో హిందూ ప్రముఖుల ఆత్మీయ సమ్మేళనం శనివారం సాయంత్రం 5 గంటలకు పట్టనంలోని తులసీ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారతీయ ప్రశిక్షణ టోలీ సభ్యులు మాన్యశ్రీ జగదీష్ కారంత్ (దక్షిణ మధ్య సంయోజక్) హాజరు అవుతున్నట్లుగా తెలిపారు.హిందూ ధర్మ పరిరక్షకులను ఒకే వేదికపై తీసుకరావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. కావున హిందూ బందువులందరు భారీ ఎత్తున తరలించి ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని, ప్రతి హిందువు పాల్గొనాలని హిందూ వాహిని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు, పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి యూనిఫాంలు, పాఠ్యపుస్తకాల విషయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.కాంపౌండ్ వాల్, మౌలిక సదుపాయాలపై అధికారులను ఆదేశించారు.

## ఈ నెల 28న చలో సంగారెడ్డి....

### వికలాంగుల చేయిత పింఛన్ల మహా గర్జనను విజయవంతం చేయండి ,

### పి ఎస్ ఆర్ గార్డెన్ పోతిరెడ్డిపల్లి చౌరస్తా సంగారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్**
అందోల్ నియోజకవర్గం చౌటకుర్ మండలంలోముఖ్య నాయకులను కలిసి వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలను ఈ నెల 28న సంగారెడ్డి జిల్లా కేంద్రమైన పి ఎస్ ఆర్ గార్డెన్లో జరుగు సభను అలాగే ర్యాలీని విజయవంతం చేయాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వి ఎస్ రాజుమాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు జిల్లా ఇన్చార్జ్ మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ %వీఞాూ% జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి.డకూర్ సంజీవయ్య మాదిగ ముప్పారం పద్మారావు మాదిగ మల్లేశం, విహెచ్పిఎస్ నాయకులు, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎం జె ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ ,ఎర్రోళ్ల రమేష్ మాదిగ చౌటాకుర్ మండల అధ్యక్షులు,పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**యాలాల జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు సబ్ కలెక్టర్ శుక్రవారం పాఠశాలల ఆకస్మిక తనిఖీల్లో భాగంగా యాలాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఎమ్మార్వో వెంకటస్వామి తో కలిసి పరిశీలించారు. పాఠశాల పరిశుభ్రతపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం కారణంగా పాఠశాల చుట్టూ గడ్డి, ఇతర చెత్త నిలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వంటగదిని పరిశీలించి విద్యార్థులకు వడ్డించానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను, కూరగాయలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న పండ్లను పరిశీలించి అవి నాణ్యతగా లేకపోవడంతో నాణ్యమైన పండ్లను మాత్రమే విద్యార్థులకు అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ పరిశీలనలో పాఠశాల ప్రిన్సిపాల్ మంగమ్మ, స్కూల్ సిబ్బంది కృష్ణవేణి సీతారాని మమతా రజిత తదితరులు ఉన్నారు

# నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో

## పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపునిండా సన్న బియ్యం పెట్టాలన్న లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ??గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డులను ఇవ్వలేదని 10 సంవత్సరాల యువతి యువకులకు వివాహం జరిగి వారికి పిల్లలు పుట్టి పెద్దగా అయిన ఇప్పటివరకు రేషన్ కార్డు లను ఇవ్వలేదని కనీసం వారి పిల్లల పేర్లను కూడా రేషన్ కార్డులో చేర్చడానికి కూడా బిఆర్ఎస్ మరియు మాజీ ముఖ్యమంత్రి అవకాశం కల్పించలేదని
?? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ ఒకటిన్నర సంవత్సర కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను హలో లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు ?? గతంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డులు ప్రజలకు అందించమని మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు రేషన్ కార్డు లు అందుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు ?? మనూర్ మండలనికి నూతన రేషన్ కార్డులు మొత్తం 324 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఇంకా కొంతమంది అప్లై చేసుకున్న వారికి కూడా త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు రేషన్ కార్డుల పంపిణీ పక్కియ నిరంతరమని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో మండల ఉన్నతాధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన మండల కేంద్రంగా తడ్కల్ ను ఏర్పాటు చెయ్యాలి

## బిఆర్ఎస్ నాయకుల డిమాండ్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ ను నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని తడ్కల్ మండల సాధన సమితి శుక్రవారం స్థానిక పత్తి మిల్లులో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో తడ్కల్ మండల కేంద్రంగా జీవో జారీ చేయడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడంతో మండల ప్రకటన నిలిచిపోయిందని పరిసర ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న పట్లోళ్ల సంజీవరెడ్డి,గతంలో నిరసనలు,ధర్నాలు, నిర్వహించిన వారు ఈ ప్రాంతానికి వెనుకబాటుకు కారణం అవుతున్నారని ప్రజలు ప్రజా సంఘాలు మండి పడుతున్నాయి.గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదలు తడ్కల్ మండలంగా ఏర్పాటు చేస్తామన్న నాయకులు కనిపించకుండా పోయారని నూతన మండల ఏర్పాటు మాటే ఎత్తడం లేదని పరిసర ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు. గతంలో ఇచ్చిన హామీ తడ్కల్ ను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్న హామీని వెంటనే మండలంగా ప్రకటించి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఇది మాటల ప్రభుత్వమే కానీ,చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు మీకు మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే త్వరితగతీన మండలంగా ప్రకటించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలి ప్రాయంలోనే మండలాల విస్తరణలో భాగంగా రిలే నిరాహార దీక్షలు అమరణ నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని పెద్ద ఎత్తున వంట వార్పు కార్యక్రమం నిర్వహించామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మండలం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం 40 రోజుల అబ్జెక్షన్ పిరియడ్ ముగియక ముందుగానే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అధికారికంగా మండల ప్రారంభోత్సవం ఆగిపోయిందని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వంలో కొనసాగుతున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి,ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, మండలాన్ని ఏర్పాటు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికల్లో మా ప్రాంత ప్రజల ఓట్లను అడగాలని లేనియెడల, ఎమ్మెల్యే ఎంపీ తో పాటు మీ కాంగ్రెస్ కార్యకర్తలకు గ్రామాలలో తిరగనివ్వకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కోట ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దత్తు రావు,ఎంపీటీసీ ముత్యాల సాయిలు, సర్పంచ్ సాయిలు, శ్యామ్ రావు నాయిక్, రాజ్ కుమార్,చాంద్ సాబ్,అంజయ్య చారి, నరసింహ,పరిసర గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో అన్నదాన కార్యక్రమం

### దాతల సహకారంతో ప్రతి రోజు అన్నదానం -నగేశ్వర దేవాలయ పాలకమండలి ఆధ్వర్యంలో..







**తాండూరు జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు పట్టణంలోని నగరేశ్వర దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాసం పురస్కరించుకొని ప్రతిరోజు అన్నదాన కార్యక్రమానికి నిర్వహిస్తున్నట్లుగా నగరేశ్వర దేవాలయం చైర్మన్ దాదాపురం సతీష్ కుమార్ మరియు పాలకమండలి సభ్యులు తెలిపారు. శుక్రవారం నాగేశ్వర దేవాలయం ప్రాంగణంలో మొదటి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని గద్దె లక్ష్మణ చారి దాత సహకారం తో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ దాదాపురం సతీష్ కుమార్ మరియు పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ.. హిందువులకు అతి పవిత్రమైన మాసం శ్రావణమాసం అని, ప్రతి హిందూ భక్తులు ఈ మాసంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అందులో భాగంగా ఆధ్యాత్మిక , దైవ భక్తితో ప్రతి ఉన్న వారు ఈ శ్రావణమాసంలో అన్నదానం చేయాలని సంకల్పిస్తారని అన్నారు. అందులో భాగంగా దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ శ్రావణమాసంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు భక్తులు గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు జనగాం అనిల్, సోనాతి ఉజ్వల ప్రసాద్ కుమార్, దాదాపురం గురు,మరియు ఆలంపల్లి శ్రీనివాస్, శేకాపురం సతీష్, అడిగిచర్ల సంతోష్, దాదాపురం రాఘవేందర్, కత్కామ్ సతీష్ కుమార్, తదితరులు ఉన్నారు.

## మహానందిలో శ్రావణ మాసం ప్రత్యేక పూజలు

### - ప్రతి శుక్రవారం కామేశ్వరీ దేవికి ప్రత్యేక అలంకార పూజలు



**మహానంది, జూలై 25, (రిపబ్లిక్ న్యూస్)**
మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారికి ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకార పూజలు ఉంటాయని ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. దేవస్థానం కార్యాలయంలో శుక్రవారం శ్రావణమాసం ఉత్సవ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం అలంకార పూజల్లో భాగంగామొదటి శుక్రవారం గాజులతో అలంకారం ఉంటుందన్నారు. రెండో శుక్రవారం పసుపు కొమ్ములతో, మూడో శుక్రవారం ఫలములతో, నాలుగో శుక్రవారం పట్టు చీరలతో అలంకరణ ఉంటుందన్నారు. ఈ నెల 8న నంద్యాలకు చెందిన అవ్వారు గౌరీనాథ్, సరస్వతి దంపతుల సహకారంతో వరలక్ష్మి వ్రతం ఉంటుంది. కార్యక్రమంలో ఏఈఓ ఎరమల మధు, వేదపండితులు చెండూరి రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, ఉప ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు పాల్గొన్నారు.

## భక్తజనం మధ్య పల్లకిలో విహరించిన మహానందీశ్వరుడు



**మహానంది, జూలై 25, (రిపబ్లిక్ న్యూస్)**
మహానందిలో శుక్రవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఆలయ ఇంచార్జ్ సూపరింటెండెంట్ పి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, హనుమంతు శర్మ, అర్జున్ శర్మ, జనార్ధన్ శర్మ,అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు.

## కుప్పంలో దారుణం

### తిరుపతి రుయా హాస్పిటల్,చికిత్స పొందుతూ మహిళా కానిస్టేబుల్ మృతి



కుప్పం 25,జులై (రిపబ్లిక్ న్యూస్)
కుప్పం మండలం మార్వాడ గ్రామానికి చెందిన వాసు తో ప్రేమలో పడ్డ కడప జిల్లా ప్రొద్దుటూరు ఆర్టిసి డిపోలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న యువతి, వాసు పెళ్లికి నిరాకరించడంతో ప్రియుడి ఇంటి ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న యువతి. తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ చనిపోయారు.నిందితుడు మరో యువతుని పెళ్లి చేసుకువడంతోనే ఈ సంఘటన జరిగినట్లు సమాచారం,ఈ ఘటనపై పూర్తి సమాచారం రావాల్సి ఉంది.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# స్థానిక సంస్థల ఎన్నికలపై మండల స్థాయి కార్యకర్తల సమావేశం



**రాయికల్. జూలై 25( రిపబ్లిక్ న్యూస్)** జిల్లా పార్టీ ఆదేశాల మెరకు బీజేపీ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం నికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు గారు జిల్లా కన్వీనర్ వడ్డెపెల్లి శ్రీను గారు పార్లమెంట్ కో కన్వినర్ సాధశివం గారు మండల ప్రభారీ రాగిల్లా సత్యనారాయణ గారు పాల్గొని దిశ నిర్దేశం చేశారు రాబోవు ఎన్నికల్లో విజయ బావుట ఎగురావేస్తామని ధీమా వ్యక్తం చేసారు ఇట్టి కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి సాయిరాజ్ గౌడ్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి %జూఖఎం% చైర్మన్ ముత్యం రెడ్డి మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గారు బూత్ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హామీలు అమలుపరచని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి**

**రాష్ట్ర బీఆర్ఎస్ మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి**





**బషీరాబాద్ ,జూలై 25 (రిపబ్లిక్ న్యూస్):** హామీలను అమలుపరచని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని రాష్ట్ర బీఆర్ఎస్ మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి(రాజు) ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రామ్ మందిర్ ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీఆర్ఎస్ మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి హాజరై , మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు నమ్మకం కోల్పోయారని వారు ఇచ్చిన హామీలు మర్చిపోయి బిఆర్ఎస్ నాయకుల పైన నిందలు వేస్తున్నారని తెలిపారు. బషీరాబాద్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనిందర్ రెడ్డి, రంగారెడ్డి, అనంతయ్య, రవీందర్ సింగ్,పాండురంగారెడ్డి, గోపాల్ రెడ్డి,శివరాం నాయక్,జయమ్మ, నాగేంద్రయ్య,రజాక్, కృష్ణ సునీల్ ప్రసాద్,మండల యూత్ ప్రెసిడెంట్ తాహిర్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్,దాల్ మిల్లులకు సబ్సిడీ రుణాలు అందిస్తాం

**నూతన గోదాములను రైతులు సద్వినియం చేసుకోవాలి -తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**బషీరాబాద్ మండల కేంద్రంలో నూతన గోదాము, రైస్ మిల్లులు ప్రారంభించి ఎమ్మెల్యే**

**బషీరాబాద్ జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)**
రైస్, దాల్ మిల్లులు ఏర్పాటు చేసే రైతులకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను అందిస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం

బషీరాబాద్ మండల కేంద్రంలోనీ నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యం లో నూతనంగా నిర్మించిన గోదాం, మరియు రైస్ మిల్లులను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ సత్యయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నావంద్గి వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గోదాం, బియ్యం మిల్లులను రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు.వ్యవసాయ సంఘం పై రైతులు నమ్మకాన్ని ఉంచుకోవాలని తెలిపారు. రైతుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, అలాగే నూతనంగా నిర్మించిన రైస్ మిల్, రోడ్డు నిర్మాణం కొరకు తన సొంత నిధులు కోటి



రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు

అదేవిధంగా బషీరాబాద్ మండలం కాసీంపూర్ గ్రామం లో మరో సొసైటీ మంజూరైనట్లు పేర్కొన్నారు.

రైతులకు దాల్ మిల్ లకు, రైస్ మిల్ గాని ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను కూడా అందిస్తున్నట్లుగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి చైర్మన్ సత్తయ్య,



నావంద్గి వ్యవసాయ సంఘం అధ్యక్షులు వెంకటరామిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వ్యవసాయ సంఘం సెక్రటరీ వెంకటయ్య, పాలకవర్గం సభ్యులు గోపాల్, పాపమ్మ,నవీన్ రెడ్డి, రంగారెడ్డి, అశోక్ చంద్ర గౌతమ్,శ్రీనివాస్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,గోపాల్ రెడ్డి,నర్సిరెడ్డి అనసూయ, సంఘం సిబ్బంది ఫారుక్, రాజశేఖర్, బందప్ప, తుకారం తదితరులు పాల్గొన్నారు

# తాండూరు టూ బీదర్ బస్సు సర్వీసు ప్రారంభం

**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో రవాణా సౌకర్యం**

**హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దెముల్ గ్రామస్థులు**

**పూజ చేసి ప్రారంభించిన టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్**

**పెద్దెముల్ జూలై 24 (రిపబ్లిక్ న్యూస్) :**
ఈ శ్రావణమాసంలో తాండూరు నుంచి కర్ణాటక రాష్ట్రం లోని బీదర్ పుణ్యక్షేత్రం కు బస్సు సర్వీసు ప్రారంభం కావడంపై పెద్దెముల్ మండల గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్, పెద్దెముల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రియాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బీదర్ కు వెళ్లే బస్సు కు పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్ మాట్లాడుతూ గతంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు ఆర్టిసి డిపోకు వెళ్లినప్పుడు తాండూరు పట్టణం నుండి బీదర్ పుణ్య క్షేత్రనికి వెళ్లడానికి బస్సు సర్వీసును



ప్రారంభించాలని, తద్వారా బీదర్ మండల కేంద్రంలో ఉన్న ప్రజలకు ఎంతగానో అవసరమని, తాండూరు డిపో మేనేజర్ సురేష్ ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు శ్రావణమాసం మొదలుతోనే తాండూరు నుంచి బీదర్ వరకు బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు దీని ద్వారా తాండూరు డిపో నుండి బీదర్ వరకు వయ పెద్దేముల్, కుంచారం, జహిరబాద్ మీదుగా బస్సు వెళ్లడం జరుగుతుందని బీదర్ పుణ్యక్షేత్రానికి వెళ్లేందుకు ఎంతగానో ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సౌకర్యానికి



కల్పించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేకతలు తెలిపారు. ప్రజలు ఇట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరోవైపు బస్ డిపో నుంచ ఉదయం 6 గంటలకు, మధ్యానం 1-30 కు, బీదర్ నుండి తాండూరు కు ఉదయం 9-30 . సాయంత్రం 5 గంటలకు బస్సు సౌకర్యం ఉండనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి, నాగులపల్లి గడం శేఖర్ పటేల్, శ్రీను, ఎర్ర రవి, డి.వై.అరవింద్, పడగల రాజు తదిరులు పాల్గొనారు.

# నారాయణఖేడ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై విద్యా చరన్ రెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ పట్టణం, పరిసర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విద్యా చరన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాగులు, చెరువులు, లోతైన ప్రదేశాలకు వెళ్లకండన్నారు. తెగిన విద్యుత్ తీగల్ని తాకవద్దని, ప్రమాదాలు కనిపించిన వెంటనే 100 నంబర్కు సమాచారం ఇవ్వండన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండేవారు సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని లబ్ధిదారులకు రూ. 5,11,000 విలువైన 12 చెక్కులను ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, మండల అధ్యక్షుడు వెంకటేశం కలిసి శుక్రవారం అందజేశారు. జహీరాబాద్, నర్సాపూర్, వనంపల్లి, మచ్నూర్, ఈదులపల్లి, కృష్ణపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఎస్పీ ,అడిషనల్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నాగలిగిద్ద ఎస్సై రామకృష్ణ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ నాగలిగిద్ద మండల నూతన ఎస్సై రామకృష్ణ సంగారెడ్డి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ సంజీవ్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

# నారాయణఖేడ్ లో బిఆర్ఎస్వీ- బనకచర్ల జంగ్ సైరెన్ కార్యక్రమం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి కృష్ణ నదుల అనుసంధానం తో బనకచర్ల లో నిభందనలకు విరుద్దంగా చేపట్టిన ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న జంగ్ సైరెన్ కార్యక్రమాన్ని ఈరోజు నారాయణఖేడ్ లోని వివిధ కళాశాలలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు భూపాల్ రెడ్డి గారి ఆదేశాలతో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు తుర్కపల్లి అంజగౌడ్ ఆద్వర్యంలో జిల్లా కోఆర్డినేట్ రాజేందర్ నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా జరుగుతున్న నష్టాన్ని కరపత్రాలను పంపిణీ చేసి వివరంగా వివరించడం జరిగినది. కేంద్ర జలసంఘం ఆమోదం, సిడబ్ల్యుసి ఆమేదం, అపెక్స్ కమిటీ ల అమోదం లేకుండా వరద జలాలలో మన తెలంగాణకు రావలసిన వాట తేల్చకుండా ప్రాజెక్టు నిర్మాణం అక్రమం అని తెలపడం జరిగినది.దీనికి సంభందించి మాజీ నీటిపారుదలమాత్యులు తన్నీరు హరీష్ రావు గారు ఇచ్చిన ప్రెస్ మీట్ ను చూడాలని తెలిపినారు.. అదేవిధంగా కళాశాల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్సూర్, సంగారెడ్డి బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు శ్రీహరి, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు అశోక్ రెడ్డి, పవన్ పాటిల్, లక్ష్మణ్ నాయక్, నర్సింలు యాదవ్, శంకర్ నాయక్ గణపతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేశ్ గారు, ఆందోళ్ నియోజకవర్గం అధ్యక్షులు నాగరాజు, మల్గొండ ,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ





**రాయికల్.జూలై 25. ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా,రాయికల్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాయికల్ మరియు మైతాపూర్ కు చెందిన 80 మంది కల్లుగీత కార్మికులకు 100 శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్లను శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ముందుగా రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ...అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గౌడన్న లకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య కిట్ల పంపిణీ చేపట్టారనీ,గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని పలు పరమార్శలలో సమస్యలు దృష్టికి వచ్చాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు.రక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలనీ,రాయికల్ ఎక్సైజ్ సర్కిల్ ధర్మపురి నుండి జగిత్యాల కు మార్చడం జరిగిందనీ,రాయికల్ పట్టణం అభివృద్ధికి 20 కోట్ల వరకు మంజూరు చేయటం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత, సీఐ సర్వేశ్వర్, పాక్స్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, రాజీ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుతరావు, ఎనగందుల శ్రీనివాస్, విఠల్, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, గంగారెడ్డి, పడిగేల రవీందర్ రెడ్డి, నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, అనుపురం శ్రీనివాస్ గౌడ్, రాజేశ్ గౌడ్ తదితర గౌడ్ సంఘం నాయకులు, పట్టణ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# YR జ్యువలర్స్ ను ప్రారంభించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్,**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26రిపబ్లిక్ న్యూస్:**నారాయణాఖేడ్ నియోజికవర్గం నారాయణాఖేడ్ మున్సిపల్ కి చెందిన సయ్యద్ యునుస్ ఆహ్వానం మేరకు వారి నూతన %YR% జ్యువలర్స్ షాప్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ రిబ్బన్ కాట్ చేసి ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు వారితో యునస్.రామ్ రెడ్డి,హాశం అలీ. బీ రాజు. శ్రీనివాస్ రెడ్డి.మైపతి.మాజిద్. నొమన్ తదితరులు కలరు

# టీచర్‌గా మారిన సబ్ కలెక్టర్..

**- పది విద్యార్థులకు సైన్స్ బోధన**




**యాలాల జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ టీచర్‌గా మారి విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టును బోధించారు. శుక్రవారం యాలాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల స్కూల్‌ను తనిఖీ చేసారు . ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టు పై కొన్ని విషయాలను ఆరా తీశారు. ఆ తరువాత విద్యార్థులకు సైన్స్ లోని ఆసిడ్ పై బోధించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు సైన్స్ పై పలు అంశాలను వివరించారు. సబ్ కలెక్టర్ స్వయంగా సైన్స్ సబ్జెక్టు పై మెలుకువలు నేర్పిస్తుంటే విద్యార్థులు శ్రద్ధగా పాఠాలను విన్నారు. విద్యార్థులతో చాలాసేపు తరగతి గదిలోనే ఉండి పాఠాలు బోధిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**రాయికల్. జూలై 25.( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో భూపెల్లి కవిత గోపి , బొమ్మెన మమత మొగిలి,బొమ్మెన లావణ్య సుల్తాన్,మకిలి రాజవ్వ ముత్తయ్య ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గుపోసి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు. అర్హులు ఎవరైనా ఇండ్లు మంజూరు కాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులు అందరికీ ప్రభుత్వం తప్పకుండా ఇండ్లను మంజూరు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో %ఎజూఎశీ% చిరంజీవి,%ఖవ% ప్రసాద్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ %ూవీజ% ఛైర్మెన్ గన్నే రాజిరెడ్డి,కోల శ్రీనివాస్, రవీందర్ రావు,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, ముకీద్,తిరుపతి గౌడ్,గ్రామ,మండల నాయకులు ,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# 27వ తేదీ నంద్యాలలో రాయలసీమ స్థాయి వైద్య వైజ్ఞానిక సదస్సు

## . 12 మంది వివిధ రంగాల వైద్య నిపుణుల ప్రసంగాలు




వైద్య వైజ్ఞానిక సదస్సు సైంటిఫిక్ ప్రోగ్రాం బ్రోచర్ విడుదల చేస్తున్న ఐఎంఏ నాయకులు.

**నంద్యాల జులై 25( రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ నిర్వహణలో ఈ నెల 27వ తేదీ ఆదివారం నంద్యాలలో సౌజన్య కన్వెన్షన్ సెంటర్లో రాయలసీమ, నెల్లూరు జిల్లాలతో కూడిన ఐఎంఏ జోన్ 3 ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మధు మణి సమావేశ భవనంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో సదస్సు నిర్వాహక చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, సదస్సు వైజ్ఞానిక కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, వైజ్ఞానిక కమిటీ కార్యదర్శి, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి సదస్సు వివరాలు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.నందకిషోర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం లో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభిస్తారు. గౌరవ అతిథులుగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, రాష్ట్ర వివిధ ప్రాంతాల నుండి వచ్చే ఐఎంఏ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే వైద్య వైజ్ఞానిక సదస్సులో 12 మంది వివిధ వైద్య రంగాలకు చెందిన నిపుణులు వివిధ అంశాలపై మల్టీమీడియా సహకారంతో ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతుంది. రాయలసీమ లోని కర్నూలు అనంతపురం, కడప, చిత్తూరు ఉమ్మడి జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లా నుంచి 700 మంది వైద్యులు సదస్సులో పాల్గొనడానికి ప్రతినిధులుగా నమోదు చేసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మెడికల్ కౌన్సిల్ లో తమ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందని ఆ సమయంలో నిరంతర వైద్య విద్య పాయింట్లు సంవత్సరానికి ఆరు చొప్పున 30 పాయింట్ల సర్టిఫికెట్స్ జతపరచవలసి ఉంటుందన్నారు. ఈ సదస్సుకు హాజరైన వారికి ఏపీ మెడికల్ కౌన్సిల్ రెండు పాయింట్ల సర్టిఫికెట్ ను అందజేస్తారని తెలిపారు. వైద్యంలో వస్తున్న ఆధునిక విధానాల పట్ల, నూతన పరికరాల పట్ల వైద్యులు నిరంతరం అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ఆధునిక చికిత్సలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఈ వైద్య వైజ్ఞానిక సదస్సుల నిర్వహణ ప్రధాన ఉద్దేశం ఇదే అని తెలిపారు. సదస్సుకు ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులుగా శాంతిరాం వైద్య కళాశాల మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవిని మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు నియమించారు.

**సదస్సులో ప్రసంగిస్తున్న వైద్య నిపుణులు:**

ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ నిపుణులు డాక్టర్ రవీంద్ర, అపోలో ఆసుపత్రి న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ సురేష్, హైదరాబాద్ యశోద ఆసుపత్రి హెమటాలజీ నిపుణులు డాక్టర్ అశోక్, యశోద ఆసుపత్రి క్రిటికల్ కేర్ శాకాధిపతి డాక్టర్ మిశ్రా, అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ ధనుంజయ రావు,శాంతిరాం వైద్య కళాశాల మైక్రో బయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి,కర్నూలు విశ్వభారతి వైద్య కళాశాల సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ బి.జి.రాహుల్, నంద్యాల ఉదయానంద ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామేశ్వర్ రెడ్డి, నంద్యాల మధుమణి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్, శాంతిరాం వైద్య కళాశాల ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగిస్తారు.

# ఘనంగా ప్రపంచ ఐ వి ఎఫ్ దినోత్సవం

### - సంతానలేమికి ఐవీఎఫ్ గొప్ప వరం: డాక్టర్ అరుణకుమారి



ప్రపంచ ఐ వి ఎఫ్ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మహిళా వైద్యులు

**నంద్యాల జూలై 25 (రిపబ్లిక్ న్యూస్) :** శుక్రవారం "ప్రపంచ ఐ.వి.ఎఫ్. ( టెస్ట్ ట్యూబ్ బేబీ) దినోత్సవం", పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి ఆసుపత్రి ఆవరణలో నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో, నెరవాటి సంతాన సాఫల్య కేంద్ర వైద్యురాలు, ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్ అరుణకుమారి నిర్వహణలో ఘనంగా నిర్వహించారు.

ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ నెరవాటి వినోద్ విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ వేగంగా మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో,ఆలస్యంగా వివాహాలు చేసుకోవడం, పని వేళలు మారడం, ధూమ ,మద్యపానం, పని ఒత్తిడి వంటి వివిధ కారణాలు దంపతులలో సంతానలేమి కి దారి తీస్తున్నాయని, టెస్ట్ ట్యూబ్ బేబీ (ఐ వి ఎఫ్ విధానం) కనిపెట్టడం సంతానలేమి తో బాధపడుతున్న దంపతులకు ఒక గొప్ప వరంగా పరిణమించిందన్నారు .గతంలో నగరాలలో మాత్రమే ఉండే ఈ సదుపాయం ఈరోజు నంద్యాల పట్టణంలో కూడా అందుబాటులోకి రావడం జరిగిందని ఇప్పటికే అనేక మంది దంపతులు ఈ విధానం ద్వారా పిల్లలు కనడం జరిగిందన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఇటీవల జనాభా పై నిపుణుల అధ్యయన కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలలో జనాభా అధికం చేయాల్సిన అవసరం, అందుకు అనుగుణమైనటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రతిపాదించిందని , అదేవిధంగా పేద దంపతులకు సంతాన లేమి ఉన్న పక్షంలో ఆర్థిక సహకారం ప్రభుత్వం ద్వారా అందించడం ద్వారా ఐవీఎఫ్ విధానంలో సంతానం పొందే అవకాశం కల్పించాలని కూడా కమిటీ సూచించారని తెలిపారు. భవిష్యత్తులో మానవ వనరులే దేశ సంపదగా మారనున్నాయని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, డాక్టర్ నాగమణి, డాక్టర్ కల్పన, డాక్టర్ నర్మద, డాక్టర్ నాగరేఖ, డాక్టర్ మాధవి, డాక్టర్ రజని, డాక్టర్ సునీత,డాక్టర్ అరిఫా భాను, డాక్టర్ తనూజ, డాక్టర్ ఫాతిమా, డాక్టర్ రాధిక, డాక్టర్ సుసుమ, డాక్టర్ చంద్రకళ, ఆసుపత్రి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పాలక మండలి ప్రమాణం

### ఒకే రోజు మూడు గ్రామాల్లో ఆలయ చైర్మన్ ల ప్రమాణ స్వీకారం



ఈర్నపాడు పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం



కడమల కాల్వ ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం



సింగవరం ఆలయ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

**బండి ఆత్మకూరు జులై 25, (రిపబ్లిక్ న్యూస్)-** బండి ఆత్మకూరు మండలంలో ఒకే రోజు మూడు గ్రామాల్లో ఆలయ నూతన పాలక మండల్ల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. శుక్రవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయాల ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా మండలంలోని కడమల కాల్వ గ్రామంలో వెలిసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి ఏర్పాటైన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్ది గారి బలరాముడు ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ చైర్మన్ గా అనకల బాలన్నను ధర్మకర్తల మండలి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దీంతో ఆలయ అధికారులు దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అలాగే ఈర్నపాడు గ్రామంలో వెలసిన ఈశ్వర, చెన్నకేశవ, కోదండ రామస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ చైర్మన్ గా వరద చిన్న కాశన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్యం శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పిట్టం రామకృష్ణారెడ్డి, మాజీ ఓంకారం దేవస్థానంచైర్మన్ చింతకుంట శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బండి శ్రీనివాసులు,సిద్ధం ప్రతాప్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సింగవరం గ్రామంలోనీ చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఆలయ చైర్మన్ గా ఎం.శివ సాయి సంజన నాయుడును ధర్మకర్తల మండలి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఆలయ నియమ నిబంధనల ప్రకారము ఆలయ చైర్మన్, కమిటీ సభ్యుల చేత ఆలయాల ఇన్స్పెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సూల రాణి పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులను సన్మానించారు. అలాగే ఆలయ అధికారులు ఆయా గ్రామాల్లోని నూతనంగా ఎన్నికైన పాలకమండలిని పూలమాలలు వేసి శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్, రామ సుబ్బయ్య, ఎం.మణి, ఎం.నాగేంద్ర, ఎం.రాజు, నబి రసూల్, ధనుంజయ గౌడ్, కలాం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొద్దిపాటి రోజులకే పగిలిన సీసీ రోడ్డు నిర్మాణం

### కౌలూరు లో రోడ్డు పై నిలిచిన వర్షపు నీరు,తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు ప్రజలు,వాహనదారులు






**పాణ్యం,ప్రతినిధి జూలై 25(ప్రజా రిపబ్లిక్ న్యూస్):** మండల కేంద్రమైన కౌలూరులోని ఎస్సీ కాలనీలోని రైల్వే ట్రాక్ ప్రక్కనవెళ్లే రోడ్డుపై ఉన్న సీసీరోడ్డు గుంతల్లో వర్షపు నీరు నిలిచింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్ బీ అధికారులు స్పందించి సీసీ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పత్రికల్లో తప్పుడు కథనాలు సరికాదు...

## న్యాయపరమైన చర్యలు తీసుకుంటా...

### డాక్టర్ కోయ ప్రవీణ్,రాయలసీమ రేంజ్ డిఐజి...



**కర్నూలు ప్రతినిధి జూలై 25 (రిపబ్లిక్ న్యూస్)** రాజకీయ విద్వేషాలతో కొన్ని పత్రికలు నిరాదార తప్పుడు కథనలు ప్రచురణ చేయడం సరికాదని,అటువంటి పత్రికలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని రాయలసీమ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ పేర్కొన్నారు.ఒక ప్రముఖ పత్రికలో తనపై వ్యక్తిగతంగా టార్గెట్ చేసి, రాయలసీమలో అనకొండ ఐపిఎస్ వార్తను ప్రచురణ చేసిన నేపథ్యంలో రాయలసీమ రేంజ్ డీఐజి కోయ ప్రవీణ్ స్పందించారు.ఈ మేరకు జిల్లా డిఐజి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా డిఐజి కోయ ప్రవీణ్ మాట్లాడుతూ రాజకీయంగా అధికారులపై తప్పుడు వార్తలు ప్రచురణ చేయడం తగదన్నారు.గతంలో విశాఖపట్నంలో తాను ఎస్పీగా పని చేసిన కాలంలో గంజాయి సాగు పెద్దఎత్తున రవాణా జరిగినట్లు పేర్కొన్నారు.అదేవిదంగా అసంఘీక కార్యక్రమాలు జరిగాయని చెప్పారు.ఆ సమయంలో వాటిని కట్టడి చేసిన పరిస్థితి ఉందన్నారు.అదేవిదంగా తాను పనిచేసిన ప్రాంతాలలో అసాంఘీక కార్యక్రమాలపై నిబద్దతతో పని చేయడం కొందరు రాజకీయ దళారులకు నచ్చలేదన్నారు.దీంతోనే తనపై గతంలో అనేక కుట్రలు చేశారని అన్నారు.ఆ కుట్రలు సైతం ధీటుగా ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు.అదేవిదంగా ప్రస్తుతం కుట్ర పూరిత చర్యలకు ప్రయత్నం జరుగుతుందని చెప్పారు.అందులో భాగంగానే నేడు తప్పుడు వార్త ప్రచురణ చేయడం జరిగిందన్నారు.వ్యవస్థలో పాతుకుపోయిన దళారీల వల్ల నిబద్దత కలిగిన అధికారులపై ఇలాంటి కుట్రపూరిత చర్యలు జరుగుతాయని చెప్పారు.ఏదిఏమైనా తనపై తప్పుడు వార్త ప్రచురణ చేసిన సంస్థ,సిబ్బందిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని డిఐజి తెలిపారు.

# కంపమళ్ళ గ్రామంలో రాత్రిబస,పల్లె నిద్ర, కార్యక్రమం

### ఇన్స్పెక్టర్ హనుమంత్ నాయక్





**నంద్యాల క్రైం, జులై 24, (రిపబ్లిక్ న్యూస్):** ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో రాత్రి బస , పల్లె నిద్ర ,కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కంపమళ్ళ ఫ్యాక్షన్ గ్రామంలో కోయిలకుంట్ల ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరాదీశారు ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, బాలబాలికల పై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు, సైబర్ మోసాల బారిన పడకూడదని, గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జరిగే అనార్థాల గురించి తెలియజేశారు. అపరిచితుల కాల్స్, లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని మోసపూరిత ఏపీకే ఫైల్ పై ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు వివరించారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు. గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

## జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్... ప్రజల భద్రతకు భరోసా





**నంద్యాల క్రైం, జులై 25, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీలు గ్రామ/పట్టణాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల భద్రత, రక్షణలో భాగంగా గ్రామ/పట్టణాల్లో ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించారు.ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడిపై నిఘా, సైబర్ క్రైమ్,రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన తదితర చర్యలు చేపట్టారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రహదారి భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యాలను చేరాలని పోలీస్ అధికారులు ఆకాంక్షించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com